News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :233 | ఖమ్మం | మంగళవారం, అక్టోబర్ 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## కరీంనగర్ పాలిటిక్స్‌లో రేర్ సీన్..

### ఒకే వేదికపై కమలాకర్, సంజయ్, సత్యనారాయణ

ముగ్గురు మూడు వేర్వేరు పార్టీలకు (బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్) చెందిన నేతలు. నిత్యం ఒకరిపై మరొకరు విమర్శలు వర్షం కురిపించుకుంటారు. అలాంటిది ఒకచోట ఎదురుపడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి.

వివరాలు 2లో..

## కౌలు రైతులకు న్యాయం చేసేలా నూతన చట్టం

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



గుంటూరు (కలెక్టరేట్): పంట రుణాలు, ప్రభుత్వ సాయం, విపత్తుల సమయంలో ఇచ్చే పరిహారం కౌలు రైతులకు అంది, వారికి న్యాయం జరిగేలా నూతన కౌలు చట్టం తీసుకొస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

వివరాలు 2లో..




# వరద నష్టం పనులకు 11,713 కోట్లు రిలీజ్ చేయండి

- తక్షణ సాయం కింద రూ.5,438 కోట్లు ఇవ్వండి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ వినతి
- విభజన సమస్యలను పరిష్కరించండి
- రాష్ట్రానికి మరింత మంది ఐపీఎస్‌లను కేటాయించాలి
- తీవ్రవాద ప్రభావాన్ని తగ్గించేందుకు ఉన్నతమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు వెల్లడి
- ఢిల్లీలో ఎల్‌డబ్ల్యూఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్, అధికారులు
- 2026 వరకు నక్సలిజాన్ని నిర్మూలిస్తం : అమిత్ షా

తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు రిలీజ్ చేయాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ కోరారు. తక్షణ సాయం కింద రూ. 5,438 కోట్లు ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎస్సార్ ఏపీ జితేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, సీఎం సెక్రటరీ శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగజీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటలతోపాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తాము మౌలిక వసతుల పునరుద్ధరణతోపాటు మరమ్మతు పనులను వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబర్ 2న తాను లేఖ రాసిన విషయాన్ని అమిత్ షాకు

వివరాలు 2లో..

## బఫర్ జోన్‌లోని ఇండ్ల జోలికి పోవట్లే

- మూసీ బాధితులకు మరోచోట మెరుగైన ఇండ్లు ఇస్తం : డిప్యూటీ సీఎం భట్టి
- ప్రతిపక్షాలు పబ్లిక్‌ను తప్పుదోవ పట్టిస్తున్నయ్
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున చెరువులు కబ్జా
- ఇలాగే కొనసాగితే హైదరాబాద్ ప్రజలకు పెను ప్రమాదం
- నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనేదే మా తపన
- తమకు ప్రజా ఎజెండా తప్ప వ్యక్తిగత ఎజెండా లేదని వెల్లడి
- ఓఆర్ఆర్‌లోపు ఆక్రమణకు గురైన చెరువులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

వివరాలు 2లో..




హైడ్రా పరిధిలోని బఫర్ జోన్ లో ఉన్న ఇండ్లను తాము కూల్చడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జీహెచ్‌ఎంసీ, ఓఆర్ఆర్ పరిధి లోపల పెద్ద ఎత్తున చెరువులు కబ్జాలకు గుర్యయాయని, కొన్ని చెరువులను పూర్తిగా మాయం చేశారని తెలిపారు. ఈ నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ తపన అని, ఇప్పుడున్న చెరువులనైనా కాపాడుకోవాలని, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు.

## మైక్రో ఆర్ఎన్ఏపై పరిశోధనలకు నోబెల్

- అమెరికా శాస్త్రవేత్తలను వరించిన అత్యున్నత ప్రైజ్
- 2024 నోబెల్ బహుమతుల ప్రకటన మొదలు
- ఈ నెల 14 న శాంతి పురస్కారం ప్రకటనతో ముగింపు
- డిసెంబర్ 10న విజేతలకు జ్ఞాపికలు, ప్రైజ్ మనీ అందజేత



స్టాక్ హోం : వైద్య శాస్త్రంలో అత్యున్నత పురస్కారం నోబెల్ ఈసారి అమెరికా సైంటిస్టులను వరించింది. జన్యువుల నియంత్రణకు సంబంధించిన మైక్రో ఆర్ఎన్ఏ ఆవిష్కరించినందుకు విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్ కున్ లకు ఈ ఏడాది మెడిసిన్ లో నోబెల్ ప్రైజ్ కు ఎంపిక చేసినట్లు కమిటీ ప్రకటించింది. సోమవారం

వివరాలు 2లో..

## జమ్మూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికలఓట్ల లెక్కింపు ఇయ్యాల్నే

### కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

### ఉదయం 8 నుంచి లెక్కింపు షురూ

చండీగఢ్/శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనున్నది. ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రారంభిస్తామని ఈసీ ప్రకటించింది. ఆయా పార్టీల ఏజెంట్లందరూ తెల్లవారుజామున ఐదు గంటలకే లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించింది. కౌంటింగ్

వివరాలు 2లో..



## 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించండి

- తీవ్రవాద కార్యకలాపాల నిర్మూలనకు సహకరించండి
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర హోం మంత్రి అనిత వినతి

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో వామపక్ష తీవ్రవాద కార్యకలాపాల నిర్మూలనకు భద్రతా సంబంధ వ్యయం పథకం కింద 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. సోమవారం దిల్లీలో కేంద్ర హోం మంత్రి ఆధ్వర్యంలో జరిగిన నక్సల్ ప్రభావిత రాష్ట్రాల

వివరాలు 2లో..



## పీవీ సునీల్‌కుమార్‌పై క్రమశిక్షణ చర్యలు

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించేలా పోస్టులు
- అభియోగాలపై 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

'సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి, సాక్షాత్తూ సుప్రీం కోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా' అంటూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శిస్తూ, ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టిన ఏపీ సీఐడీ పూర్వపు విభాగాధిపతి

వివరాలు 2లో..



## దసరా ఎఫెక్ట్... స్పెషల్ బస్సులు ప్రకటించిన టీజీఎస్ఆర్టీసీ

- దసరా పండుగకు స్వస్థలాలకు వెళుతున్న జనాలు
- బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు కిటకిట
- 6,304 ప్రత్యేక బస్సులు ప్రకటించిన తెలంగాణ ఆర్టీసీ




దసరా పండుగ నేపథ్యంలో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన వలసజీవులు హైదరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు వెళుతున్నారు. దాంతో, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు విపరీతమైన

వివరాలు 2లో..

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే దసరా కానుక ఇదేనా..?

- బీఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్ లో 118 జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.
- రాజకీయ కక్షలో భాగంగా బతుకమ్మ, దసరా పండుగల వేళ జర్నలిస్టుల కుటుంబాల్లో ఆవేదన

వివరాలు 2లో..



## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలె



రాష్ట్రంలో రుణమాఫీని కంప్లీట్ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాపు లేఖ రాశారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఇవాళ నిర్మల్‌లో ప్రెస్‌మీట్ లో ఆయ న మాట్లాడారు.. సీఎం ప్రధా నికి రాసిన లేఖలో అవాస్తవా లు ప్రస్తావించారని తెలిపారు. 'రైతుల రుణమాఫీపై రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## హత్య కేసులో నందిగం సురేష్‌కు రిమాండ్

### బెయిల్ పిటిషన్‌పై విచారణ 9కి వాయిదా



వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మరియమ్మ అనే వృద్ధురాలి హత్య కేసులో మంగళగిరి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. పీటీ వారెంట్‌పై తుళ్లూరు పోలీసులు ఆయన్ను సోమవారం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించింది. దాంతో ఆయన్ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని గుంటూరు నాలుగో అదనపు కోర్టులో సురేష్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ బుధవారానికి

వివరాలు 2లో..

# వరద నష్టం పనులకు 11,713 కోట్లు రిలీజ్ చేయండి

- మొదటి పేజి తరువాయి

గుర్తు చేశారు. వరద నష్టం, విభజన చట్టంలోని హామీల అమలు, ఐఏఎస్, ఐపీఎస్ ల సంఖ్య పెంపు ఇతర అంశాలపై అమిత్‌షాతో చర్చించారు. రాష్ట్రంలో పంటలు, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి, రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30న నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఆ నిధులు ఎంతమాత్రం సరిపోవని అన్నారు. అయినా..వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున.. వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. 2024-%-%25 ఏడాదికి గాను ఎస్‌డీఆర్‌ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని సీఎం తెలిపారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను, గతంలోని ఎస్‌డీఆర్‌ఎఫ్ పను లకు సంబంధించిన నిధుల ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని తెలిపారు.

### విభజన సమస్యలపై దృష్టిపెట్టండి

ఏపీ విభజన చట్టం అమలుకు సంబంధించి కేంద్ర హోం శాఖ నోడల్ ఆఫీసుగా ఉన్నదని, ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ 10లోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని రిక్వెస్ట్ చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఏపీ క్లెయిమ్ చేసుకుంటున్నదని అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించండి..

డ్రగ్స్ కంట్రోల్, ఇతర కీలక అంశాలు, పాలనా సౌలభ్యం కోసం రాష్ట్రానికి అదనంగా 29 ఐపీఎస్ పో స్టులు కేటాయించాలని అమిత్ షాను రేవంత్ కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై రివ్యూ చేపట్టాలని, అదనపు పోస్టులు కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు.

### ఆ 3 జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చాలని అమిత్ షాను సీఎం రేవంత్ కోరారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్‌తో తెలంగాణకు సరిహ ద్దు ఉండడంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాల విజ్ఞప్తి చేశారు.

ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేండ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవ డానికి నిబంధనలు సడలించాలని రిక్వెస్ట్ చేశారు. తెలంగాణ సరిహద్దుల్లోని మలుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహాముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పా రు. తెలంగాణ పోలీస్ శాఖలో కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో (ఏఈటీ) శిక్షణ ఇప్పిస్తున్నట్టు చెప్పారు.

# బఫర్ జోన్‌లోని ఇండ్ల జోలికి పోవట్లే

- మొదటి పేజి తరువాయి

మూసీ ప్రక్షాళన విషయంలో ఎవరికి వ్యక్తిగత ఎజెండాలు లేవని స్పష్టం చేశారు. సోమవారం సెక్రటేరియెట్‌లో 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "చెరువుల్లో కట్టిన ఇల్లు కూల్చాలనే తపన లేదు. చెరువులను కాపాడుకోవాలనేదే మా తపన. చెరువుల పరిరక్షణ అనేది అందరి కోసం చేసిన ఆలోచన. చాలా బాధాతప్త హృదయంతో చెబుతున్నా. మూసీ కూడా చాలా కబ్జాకు గురైంది. అక్కడ ఎవరూ నివసించలేని పరిస్థితి. ప్రపంచంలో నది పరీవాహక ప్రాంతంలోనే అనేక నగరాలున్నాయి. లండన్ నగరంలో థేమ్స్ నది నగరం మధ్యలో నుంచి వెళ్తుం ది. జపాన్ లో ఒసాకా నది ఉంది. ఆ నగరానికి మణిహారంగా మార్చారు. టోక్యోలో సుమిధ నది ఉంది" అని వివరించారు. ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారిని ఏమి చేయాలో ఆలోచిస్తున్నామని, ఎవర్ని నష్టపరిచే పని ఈ ప్రభుత్వం చేయదు.. చేయబోదని చెప్పారు. మనది గ్లోబల్ సిటీనే అని, ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. మూసీ బాధితులందరితో మాట్లాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని చెప్పారు. తలుపులు తెరిచే ఉన్నాయని, ఎవరైనా వచ్చి తమ అభిప్రాయాలు చెప్పొచ్చని అన్నారు. "మీలాగా మేం గడిలో లేం. మీకు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం ఇష్టం లేకపోతే చెప్పండి. గాంధీనగర్‌లో సబర్మతి నది సుందరీకరణ చేయలేదా? ఇక్కడ మూసీ ప్రక్షాళనపై ఎందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నరు? ఇల్లు కట్టుకోవడం ఎంత విలువైందో మాకు తెలుసు. నిర్వాసితులకు అంతకంటే మెరుగైన ఇండ్లు కట్టి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నం. స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను చూసి అక్కడే ఇండ్లు కట్టే ఆలోచన చేస్తున్నం" అని ప్రతిపక్షాలనుద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎవరు ఏ సూచనలు, సలహాలు ఇచ్చినా.. ప్రజలకు మెరుగైనవి అనుకుంటే స్వీకరిస్తామని తెలిపారు. ఎలాంటి సూచనలు ఇవ్వకుండా ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే బాధ్యత లేని ప్రతిపక్షంగా భావించాల్సి వస్తుందని విమర్శించారు. తాము ముమ్మాటికీ చెరువులను రక్షిస్తామని స్పష్టం చేశారు.

### ఆ చెరువులను పూర్తిగా కబ్జా చేశారు..

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో కుంట్లూరు దగ్గర ఉన్న చెరువును భట్టి ప్రస్తావించారు. 1.62 ఎకరాల్లో ఉన్న ఈ చెరువును పూర్తిగా మాయం చేశారని, అక్కడ ఇప్పుడన్నీ నిర్మాణలే ఉన్నాయని శాటిలైట్ ఇమేజ్ చూపిస్తూ వివరించారు. రాజేంద్రనగర్ బుద్వేల్‌లో నూ 6.39 ఎకరాల చెరువు తుడిచిపెట్టుకుపోయిందని, గండిపేటలో పుప్పాలగూడ దగ్గర 9.25 ఎకరాల్లో ఉన్న చెరువును మాయం చేశారని వెల్లడించారు. బాలపూర్‌లోని మన్రివానికుంట లో 1.98 ఎకరాల్లో లేఅవుట్ వేశారన్నారు. గండిపేటలో పితురుకుంట చెరువుల్లో రెసిడెన్షియల్ కాంప్లెక్సులు వచ్చాయని తెలిపారు. ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ దగ్గర 1.92 ఎకరాలు ఉంటే ఇప్పుడు కమర్షియల్ బిల్డింగ్స్ వెలిశాయని చెప్పారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని బహదూర్‌పల్లిలో 5.49 ఎకరాల్లో ఉన్న చెరువును పూర్తిగా ఆక్రమించుకుని, బాస్కెట్, ఫుట్‌బాల్ స్టేడియం ఏర్పాటు చేసుకున్నారని వివరించారు.

# కరీంనగర్ పాలిటిక్స్‌లో రేర్ సీన్..

- మొదటి పేజి తరువాయి

కానీ ఇక్కడ మాత్రం మీరు అనుకున్నట్లుగా ఏం జరగలేదు. నిత్యం లేచిన దగ్గరి నుండి ఒకరిపై ఒకరు విమర్శల కత్తులు దూసుకునే నేతలు ఓ కార్యక్రమంలో కలిసి పాల్గొన్నారు. ఒక వేదికపై కూర్చొని కులాసాగా ముచ్చటించారు. సరదాగా మాట్లాడుకుంటూ టైమ్ గడిపారు. ఈ రేర్ సీన్ చూసిన మూడు పార్టీల కేడర్ ఖుష్ అవుతున్నారు. రాజకీయాలకు అతీతంగా తమ నాయకులు కలిసి హుందాగా వ్యవహరించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఇవాళ (2024, అక్టోబర్ 7) కరీంనగర్ లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కరీంనగర్ మహాశక్తి దేవి ఆలయంలో పెద్ద ఎత్తున దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే ఇవాళ మహాశక్తి అమ్మవార్లను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకున్నారు.

కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ 11 రోజుల భవానీ దీక్షలో భాగంగా మహాశక్తి ఆలయంలోనే ప్రస్తుతం బస చేస్తున్నారు. ఈ క్రమంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేలు గంగుల, కవ్వంపల్లి కేంద్రమంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్, గంగల కమలాకర్, మేడిపల్లి సత్యనారాయణ ఒకే చోట కూర్చొని

సరదాగా మాట్లాడుకున్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఏర్పాటు చేసిన దాండియా కార్యక్రమాన్ని ముగ్గురు కలిసి వీక్షించారు. సంజయ్, గంగల కమలాకర్, మేడిపల్లి సత్యనారాయణ ఒకే చోట కూర్చున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజకీయాలకు అతీతంగా వ్యవహరించిన ముగ్గురు నేతల తీరుపై ప్రశంసలు కురుస్తోన్నాయి. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలోనేనని.. ఆ తర్వాత తామంతా ప్రజా ప్రతినిధులమని నిరూపిం చారని కేడర్ కొనియాడుతున్నారు.

# కౌలు రైతులకు న్యాయం చేసేలా నూతన చట్టం

- మొదటి పేజి తరువాయి

హామీ ఇచ్చారు. అదే సమయంలో భూ యజమానులకు ఆందోళన లేకుండా నూతన కౌలు చట్టానికి రూపకల్పన చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కౌలుదారుల హక్కుల చట్టం -2024 రూపకల్పనలో భాగంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లాల రైతులు, కౌలు రైతులు, రైతు సంఘాలు, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో గుంటూరు కలెక్టరేట్‌లో సోమవారం ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. అందరి సలహాలు, సూచనలు స్వీకరించిన తర్వాతే కౌలుదారుల చట్టం రూపకల్పన చేయాలని సీఎం చంద్రబాబు సూచన మేరకు రాష్ట్రంలో 7 ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి సదస్సు గుంటూరులో నిర్వహించినట్లు వెల్లడించారు. 'కౌలుదారుల చట్టం 2016 నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చి 40 నుంచి 50 శాతం మంది కౌలురైతులకు న్యాయం జరిగింది. 2019లో వైకాపా ప్రభుత్వం కౌలుదారుల చట్టాన్ని రద్దు చేసి, నూతన చట్టం తీసుకువచ్చింది. భూ యజమాని అంగీకరిస్తేనే కౌలుదారుకు కార్డు ఇవ్వాలని పెట్టింది. రైతులు భయంతో అంగీకారం తెలపకపోవడంతో కౌలు కార్డులు 1 నుంచి 2 శాతానికి పడిపోయాయి. ఈ నేపథ్యంలో నూతన చట్టానికి రూపకల్పన చేస్తున్నాం. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు లీజుకు తీసుకుని సాగు చేసే వారికి కౌలుకార్డులు ఇచ్చేలా చట్టంలో వెసులుబాటు కల్పిస్తాం. కౌలుదారులను కూడా సొసైటీల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. రబీ నుంచి నూతన పంట బీమా విధానం అమలు చేస్తాం' అని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి, వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్, డైరెక్టర్ డిల్లీరావు, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# పీవీ సునీల్‌కుమార్‌పై క్రమశిక్షణ చర్యలు

- మొదటి పేజి తరువాయి

పీవీ సునీల్‌కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. ఉండి ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు గుంటూరులోని నగరంపాలెం పోలీసుస్టేషన్‌లో సునీల్‌కుమార్‌పై నమోదైన హత్యాయత్నం కేసుపై.. ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు అఖిల భారత సర్వీసు (ప్రవర్తన) నియమావళి ఉల్లంఘన కిందకు వస్తాయని ప్రభుత్వం తేల్చింది. సునీల్‌కుమార్ దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని అభియోగాలను నమోదు చేసింది. దీనిపై 15 రోజుల్లోగా లిఖితపూర్వకంగా లేదా నేరుగా వాదనలు వినిపించాలని ఆదేశించిం ది. 'వివరణలో అభియోగాలకే పరిమితం కావాలి. గడువులోగా వాదనలు వినిపించక పోతే మా వద్దనున్న వివరాలు, అందుబా టులో ఉన్న సమాచారం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. దీనిపై మీరు రాజకీ య నాయకులు, ఇతరుల ద్వారా ఒత్తిడి తేవొద్దు' అని సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ విభాగం కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ సోమవారం ఉత్తర్వులిచ్చారు.

### అలా కేసు.. ఇలా ట్వీట్.. ఆపై డిలీట్

వైకాపా ప్రభుత్వ హయాంలో 2021 మే 14న రాజద్రోహం కేసులో తనను అరెస్టు చేసిన ఏపీసీఐడీ అధికారులు.. రాత్రంతా కస్టడీలో నిర్బంధించి చంపేందుకు యత్నించారంటూ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదుపై నగరంపాలెం ఠాణాలో ఈ ఏడాది జులై 11న హత్యాయత్నం, నేరపూరిత కుట్ర, నేరపూరిత బెదిరింపు తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది. పీవీ సునీల్‌కుమార్‌తో పాటు మాజీ సీఎం జగన్, అప్పటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, నాటి సీఐడీ అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌పాల్, మరికొందరు నిందితులుగా ఉన్నారు. ఈ కేసు నమోదుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ జులై 12న ఉదయం 11.44 గంటలకు సునీల్‌కుమార్ తన అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. 'సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి.. సాక్షాత్తూ సుప్రీం కోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా' అని పోస్టు చేశారు. ఇది అఖిల భారత సర్వీసు ప్రవర్తన నియమావళిలోని 7వ నియమం ఉల్లంఘన కిందకే వస్తుందని తేల్చిన రాష్ట్ర ప్రభుత్వం.. అతనిపై అభియోగాలు మోపింది. అఖిల భారత సర్వీసు అధికారులు తమ పేరుతో, లేదా ఇతరుల పేర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, చర్యలపై ప్రతికూల వ్యాఖ్యలు, విమర్శలు చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది. అయితే, సునీల్‌కుమార్ అధికారిక ఎక్స్, ఫేస్‌బుక్ ఖాతాల్లో అప్పట్లో ఆయన పెట్టిన పోస్టు ప్రస్తుతం కనిపించట్లేదు. దాన్ని ఆ ఖాతాల్లోంచి తొలగించారు. మరోపక్క, కస్టడీలో తనను చిత్రహింసలకు గురిచేసిన కేసులో నిందితుడైన పీవీ సునీల్‌కుమార్.. సాక్షులను బెదిరిస్తున్నారంటూ ఎమ్మెల్యే రఘురామ ఇటీవల సీఎం చంద్రబాబుకు లేఖలో ఫిర్యాదు చేశారు. ఇందుకు ఆధారంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టులను ప్రస్తావించారు. ఇవి ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.

# మైక్రో ఆర్ఎన్ఏపై పరిశోధనలకు నోబెల్

- మొదటి పేజి తరువాయి

ఈమేరకు నోబెల్ కమిటీ ఈ అనౌన్స్ మెంట్ చేసింది. కణజాల స్థాయిలో జన్యువుల పనితీరుపై ప్రభావం చూపే సూక్ష్మమైన ఈ ఆర్ఎన్ఏ క్యాన్సర్ చికిత్సలో కొత్త ఆవిష్కరణలకు దారిచూపుతుందని సైంటిస్టులు చెబుతున్నారు.

మానవులతో సహా జీవుల పుట్టుక, ఎదుగుదల, వాటి పనితీరుకు సంబంధించి అత్యంత కీలకమైన ఆర్ఎన్ఏను ఆవిష్కరించినందుకు ఆంబ్రోస్, రవ్ కున్ లను ఈ ఏడాది నోబెల్ ప్రైజ్ కు ఎంపిక చేసినట్లు కమిటీ ప్రకటించింది. కాగా, ప్రైజ్ మనీ కింద వారు 1 మిలియన్ డాలర్లు అందుకుంటారు. ఈ ఏడాదికి సంబంధించిన నోబెల్ ప్రైజుల ప్రకటన సోమవారం నుంచి ప్రారంభమైంది. మంగళవారం సైన్స్, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం ఎకనామిక్స్.. చివరగా ఈ నెల 14న నోబెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తారు. కాగా, విజేతలకు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్థంతి సందర్భంగా డిసెంబర్ 10న పురస్కారాలు ప్రైజ్ మనీ అందజేస్తారు.

### హార్వర్డ్ యూనివర్సిటీలో పరిశోధన..

హార్వర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఈ పరిశోధనకు ప్రొఫెసర్ విక్టర్ ఆంబ్రోస్ నేతృత్వం వహించారు. ఆయన ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్‌మసాచుసెట్స్ మెడికల్ స్కూల్ లో నాచురల్ సైన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. జెనెటిక్స్ ప్రొఫెసర్ అయిన గ్యారీ రవ్‌కున్ కూడా తన పరిశోధనను మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్, హార్వార్డ్ మెడికల్ స్కూల్ లో నిర్వహించారని నోబెల్ కమిటీ సెక్రెటరీ జనరల్ థామస్ పెర్ల్ మాన్ చెప్పారు. ప్రొఫెసర్ ఆంబ్రోస్, ప్రొఫెసర్ రవ్ కున్ లు ఇద్దరూ జన్యు లు, వాటి పరివర్తనాలపై నిశితంగా అధ్యయనం చేశారని పెర్ల్‌మాన్ వివరించారు. జన్యువుల అభివృద్ధిని నియంత్రించడం ద్వారా వాటిని సరైన సమయంలో ఎదిగేలా చేయగలిగే వీలుందని వారు విశ్వసించారని చెప్పారు. ఇందుకోసం వారు రెండు రకాల పురుగులపై పరిశోధనలు చేశారని, ఈ పురుగులలో జన్యు పరివర్తనాలను, మార్పులకు లోనైన జన్యువులను గుర్తించడంతో పాటు వాటి పాత్ర ఏమిటనేది తెలుసుకునేందుకు దృష్టి సారించారని పేర్కొన్నారు. ఈ స్టడీలో ఆంబ్రోస్, రవ్ కున్ లు ఎంఆర్ఎన్ఏను గుర్తించారని వివరించారు. క్యాన్సర్ బాధితులలో వ్యాధికారక కణాలను గుర్తించి, ఎంఆర్ఎన్ఏ ద్వారా వాటి పరివర్తనాలను, ప్రభావాన్ని కట్టడి చేసే వీలుంటుందని తెలిపారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే దసరా కానుక ఇదేనా..?

జర్నలిస్టులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం శోచనీయమని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హరీష్ రావు రియాక్ట్ అయ్యారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్‌లో 118 మంది జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే దసరా కానుక ఇదేనా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షలో భాగంగా బతుకమ్మ, దసరా పండుగల వేళ జర్నలిస్టుల కుటుంబాల్లో ఆవేదన మిగిల్చడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం శ్రమించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న దుర్మార్గ వైఖరికి ఇది మరో నిదర్శనమని ప్రభుత్వాన్ని విమర్శించారు. జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు అన్యాయం చేయవద్దని కోరిన హరీష్ రావు.. వెంటనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల రద్దు ప్రకటనను ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలె

- మొదటి పేజి తరువాయి

శ్వేతపత్రం విడుదల చేయాలి. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. రుణమాఫీపై నేను చర్చకు సిద్ధం. పంట రుణాలు మాఫీ కాక రైతులు అగ్రహంగా ఉన్నారనే, వరంగల్ కృతజ్ఞత సభ రద్దు చేసుకున్నారు. రుణమాఫీపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి 50 రోజులైన ఇప్పటికీ అధికారులు వివరాలు సేకరించడం లేదు. దీనిపై మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. ' అని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# దసరా ఎఫెక్ట్... స్పెషల్ బస్సులు ప్రకటించిన టీజీఎస్‌ఆర్టీసీ

- మొదటి పేజి తరువాయి

రద్దీతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ దసరా స్పెషల్ బస్సులు ప్రకటించింది.దసరా డిమాండ్ ను ద ృష్టిలో ఉంచుకుని 6,304 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని టీజీఎస్‌ఆర్టీసీ ఎంపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. బతుకమ్మ, దసరా పండుగలకు తమ సొంతూళ్లకు వెళ్లే వాళ్లు ఇబ్బంది

# హత్య కేసులో నందిగం సురేష్‌కు రిమాండ్

- మొదటి పేజి తరువాయి

వాయిదా పడింది. తెదేపా కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఇప్పటికే రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు ఇటీవల హైకోర్టు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ బెయిల్‌పై బయటకు వస్తే హత్య కేసులో అరెస్టు చేస్తారని భావించి.. జైల్లోనే ఉండి హత్య కేసు బెయిల్ కోసం ప్రయత్నించారు.

### హత్య కేసు నేపథ్యమిదీ..

2020లో వెలగపూడిలో రెండు సామాజిక వర్గాల మధ్య రాళ్ల దాడి చోటుచేసుకొని మరియమ్మ అనే వృద్ధురాలు మృతి చెందారు. అప్పటి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ప్రోద్బలంతోనే దాడి జరిగిందని, ఆయనపై హత్య కేసు నమోదు చేయాలని మృతురాలి సామాజికవర్గం, కుటుంబీకులు శవాన్ని రోడ్డు మీద ఉంచి ఆందోళన చేశారు. అప్పటి హోంమంత్రి సుచరిత ఆందోళనకారులతో మాట్లాడి సురేష్‌పై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎంపీ అధికారంలో ఉన్నందున పోలీసులపై ఒత్తిడి తెచ్చి మొక్కుబడిగా కేసు నమోదు చేసి దర్యాప్తును పైపైన తేల్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మృతురాలి కుటుంబీకులు తుళ్లూరు పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. దాంతో పోలీసులు ఆ కేసు దర్యాప్తు మళ్లీ చేపట్టారు. అప్పటికే తెదేపా కేంద్ర కార్యాలయం దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను మరియమ్మ హత్య కేసులోనూ రిమాండ్ విధించాలని పోలీసులు గత నెలలో మంగళగిరి కోర్టులో మెమో దాఖలు చేయగా.. మేజిస్ట్రేట్ స్పందించి ఈ నెల 7 లోపు కోర్టులో హాజరు పరచాలని ఆదేశించారు. ఆ మేరకు పోలీసులు సోమవారం సురేష్‌ని హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి జైలుకు తరలించారు.

# జమ్మూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికలఓట్ల లెక్కింపు ఇయ్యాల్నే

- మొదటి పేజి తరువాయి

సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా రెండు రాష్ట్రాల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ ఎన్నికల కమిషన్ కూడా ప్రకటించింది. హర్యానాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు స్టేట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పంకజ్ అగర్వాల్ తెలిపారు. ఈ నెల 5వ తేదీన హర్యానాలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 1,031 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 464 మంది ఇండిపెండెంట్లు, 101 మహిళలు పోటీ చేస్తున్నారు. 67.90 శాతం ఓటింగ్ నమోదైంది. ఇటీవల విడుదలైన ఎగ్జిట్‌పోల్ ఫలితాలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయి. అటు బీజేపీ నేతలు మాత్రం గెలుపుపై ధీమాగా ఉన్నారు. వరుసగా మూడో సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెప్తున్నారు. అదేవిధంగా, జమ్మూ కాశ్మీర్‌లోనూ ఓట్ల లెక్కింపునకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. మొత్తం 20 కౌంటింగ్ సెంటర్లను సిద్ధం చేసింది. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అన్ని జిల్లాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసింది. అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది, ఆయా పార్టీల ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతిస్తామని ఈసీ అధికారులు తెలిపారు.

# 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించండి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రులు, మంత్రుల సదస్సులో ఆమె ఈ మేరకు ప్రత్యేక విజ్ఞాపన చేశారు. వామపక్ష ప్రభావం అధికంగా ఉన్న ఖమ్మం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో అదనపు మానవవనరులను మోహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రత్యేక పోలీసు అధికారుల గౌరవ వేతనానికి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.25.69 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు. గత ఏడాది జూన్‌లో వివిధ పనుల కోసం రాష్ట్రం నుంచి తరలించిన 5 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలను తిరిగి పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలే అందుబాటులో ఉన్నాయని, దీనివల్ల నక్సల్ నిర్మూలన కార్యకలాపాలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు కేటాయించిన 346 మొబైల్ టవర్లలో ఇంకా 53 టవర్ల పనులు ప్రారంభించాల్సి ఉందని, వాటిని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతాల్లో 1,455 కిలోమీటర్ల రహదారులు, వంతెనల నిర్మాణం కోసం పంపిన ప్రతిపాదనలకు వెంటనే ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తవలస మండలం రెల్లి వద్ద గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం 526 ఎకరాల భూమి గుర్తించామని, ఆ ప్రాజెక్టుకు త్వరగా అనుమతివ్వాలని కోరారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమరవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో యాంటీ నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని అనిత.. కేంద్ర హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దాని సామర్థ్య నిర్మాణం, ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కేంద్రం నుంచి సహాయసహకారాలు అందించాలని కోరారు. దీనివల్ల రాష్ట్రంలో గంజాయి సమస్యను అరికట్టడంతోపాటు, నక్సలైట్లకు ఆర్థిక వనరులు సమకూర్చేవారి కార్యకలాపాలు అరికట్టేందుకూ వీలవుతుందని అమిత్‌షాకు వివరించారు. సీఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్, డీజీపీ ద్వారకాతిరుమలరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## యరమలకు నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి, విజయ్ బాబు, మట్టా దయానంద్..



**సికె న్యూస్ ప్రతినిధి, తల్లాడ :** మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, నీటిపారుదల శాఖ చైర్మన్ కాంగ్రెస్ మువ్వా విజయ్ బాబు, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తల్లాడ ఎస్సై కొండలరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రాయల రాము, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, రావూరి ప్రసాద్, దుండేటి కేశవరెడ్డి, గంటల వెంకటా చారి, జక్కంపూడి కిషోర్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని రామ అప్పారావు, వేమిరెడ్డి కృషా?రెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, గొడుగునూరి లక్ష్మారెడ్డి, మూకర ప్రసాద్, బండి బాలసౌరి, షేక్ యాకుబ్ పాషా, రావుల గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఫలించిన సిఐటియు పోరాటం...

- నాలుగు నెలల వేతానాలు ఇచ్చేందుకు అంగికారం.
- వ్నిగిలిన వేతనాలు వచ్చే విధంగా కృషిచేస్తాం
- నిరహారదీక్షలు వాయిదా వేసిన సీ ఐ టి యు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**
గిరిజన పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్ల కు రావలసిన బకాయి వేతనాల లో నాలుగు నెలల వేతనాలు చెల్లించేందుకు ఐటిడిఏ పిఓపి రాహుల్ అంగీకరించారు. ఈమేరకు సోమవారం పి ఓ ని కలిసిన పి ఎం హెచ్ వర్కర్లకు పిఓ స్పష్టం చేశారు .
రెండు రోజులలో కార్మికుల అకౌట్లలో వేతనాలు జమ అవుతాయని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి ఆధ్వర్యంలో పి ఓ ని కలిసి సమస్యల పై చర్చించారు.. పిఓ హామీ ఇచ్చిన నేపథ్యంలో నేటి నుండి ప్రారంభించ తలపెట్టిన ఆకలికేక నిరహా ధీక్షలను వాయిద వేస్తున్నట్లు సిఐటియు నాయకులు ప్రకటించారు. దసరా పండగ తరువాత ఆర్థిక శాఖలో పెండింగ్ లో వున్న వ్తైతనాల చెక్కుకూడా గ్రీన్ సిగ్నల్ లభిస్తుందని ఐ టి డి ఏ పి ఓ హామీ ఇచ్చారు. ఇందు కోసం పిఓ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శితో మాట్లాడినట్లు చెప్పారు...ముగ్గురు మంత్రులున్నా పండుగనాడు పస్తులేనా ? అనే కథనాలు ప్రముఖ పత్రికలో రావడంతో పాటు సిఐటియు దశల వారి ఫలితంగా ఎట్టకేలకు పండుగనాడు కొన్నినెలల వేతనాలైన కార్మికులకు వస్తాయని సిఐటియు నాయకులు స్పష్టం చేశారు. కార్మికులకు రావాలసిన వేతనాలు ,ఇప్పటివరకు చెల్లించిన వేతనాల పూర్తి వివరాలను అందజేయాలని పి ఓ ని సిఐటియు నాయకులు కోరారు.గాడ్స్ ఏజన్సీ ద్వారా వేతనాలు చెల్లింపు జరిగిన కాలంలో కార్మికు వేతనాల నుండి కట్ చేసిన పీఎఫ్ డబ్బులు కార్మికుల అకౌట్లలో జమ చేయలేదని సంబందిత ఎజన్సీ నిర్వాకుల పై చర్యలు తీసుకుని కార్మికులకు రావలసిన పిఎఫ్ డబ్బులు ఇప్పించాలని సిఐటియు నాయకులు కోరారు. జిఓ నెంబర్ 60 ప్రకారం వేతనాల చెల్లింపు,ప్రతినెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటి నాయకులు కోరారు.దీనిపై స్పందించిన పి ఓ ఇప్పటికే రాష్ట్ర అధికారులకు తెలియజేశామని ప్రత్యేకమైన శ్రద్ధపెట్టి సమస్యను పరిష్కారం చేయుటకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, హీరాలాల్, పీఎంహెచ్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామ, తిరుపతమ్మ,జయ,జలందర్, స్వరూప, సుభద్ర,అన్వర్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**
భద్రాచలం పాత కూరగాయల మార్కెట్ నందు ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని ఆలయ కమిటీ సభ్యులు మధు, మార్కెట్ వినోద్ శాలువాతో సన్మానించారు...
ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష?మూర్తి, ఎండి నవాబ్, భీమవరపు వెంకటరెడ్డి, ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు...

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదు....

- పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి
- 4 వార్డ్ లో అంబరాణి అంటిన బతుకమ్మ సంబరాలు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని భద్రాచల పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, సూర్య హాస్పిటల్ డాక్టర్ గీతా పావని అన్నారు. నాల్గవ వార్డు గొల్ల బజార్ లో జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొని వారు ప్రసంగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో హెూరెత్తించారు. నాల్గవ వార్డు అభివృద్ధి కమిటీ, ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి డాక్టర్ గీతా పావని మాట్లాడుతూ మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో ఎంతో సంతోషంగా ఉల్లాసంగా పాల్గొనడం అభినందనీయ మని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. ఆడపిల్లలు చదువుకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి జీవితంలో తమ కాల పై తాము నిలబడాలని అన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు రూపొందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు స్వేఛగా జీవించాలని కోరారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బాగా పేర్చిన వారికి మొదటి రెండవ మూడవ బహుమతుల తో పాటు బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీలుగా పి సునీత, డి ప్రసన్నలు వ్యవహరించారు. ఐద్వా నాయకులు డి సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, మచ్చ రమాదేవి ఏ జై గౌతమి,బెల్లంకొండ కుసుమ,వై పూరి?మ, వార్డు మహిళలు బండారు సరస్వతి, జి పద్మావతి,స్వరూప, తయారు, రమా,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ,డిజిటల్ కార్డు ల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే





**సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 07:**కుటుంబ సర్వే డిజిటల్ కార్డు ల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు.సోమవారం రోజున యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల పేర్లు నమోదు చేయాలని సూచించారు.డేటా లో నమోదుకానీ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయాలన్నారు. డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం సర్వేను పకడ్బందీగా పక్క కార్యాచరణ తో కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, మండలం పంచాయతీ అధికారి సలీం పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి.



**సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 07:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సదసుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ జిల్లా కన్వీనర్ కాశపాక మహేశ్,మండల నాయకులు ఉదరి బాలరాజ్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించికోగలమని నమ్మే వ్యక్తులు శక్తుల ద్వారానే టీపీఎఫ్ ఏర్పడింది.మొట్టమొదటి అధ్యక్షులుగా ప్రజా గాయకుడు గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన తెలంగాణ వనరుల సంరక్షణ ప్రజా ఫ్రంట్ ముఖ్య ఆశయంగా ప్రారంభమైంది. ఈ ఫ్రంట్ కు గద్దర్ తర్వాత ఆకుల భూమయ్య మరియు మద్దిలేటి అధ్యక్షులుగా పనిచేసి అమరులైనారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దానిని ప్రజాస్వామికరించే క్రమంలో ఈ ముగ్గురు అధ్యక్షులు విశేష కృషి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశాడు ప్రజాస్వామ్యం తెలంగాణ గురించి మాట్లాడినందుకు ప్రజా ఫ్రంట్ కార్యకర్తలను నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన టీపీఎఫ్ ఉనికి లేకుండా చేయాలని కెసిఆర్ ప్రభుత్వం భావించింది ప్రజా సమస్యల మీద ప్రశ్నించే గొంతులు లేకుండా చేయాలని కెసిఆర్ అనుకున్నాడు కానీ టీపీఎఫ్ కార్యకర్తలు గుండెనిభరంతో ఆ నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు.టీపీఎఫ్ ను తిరిగి నిలబెట్టడానికి కృషి చేశారు వేలాదిమంది కార్యకర్తలను నాయకులను సమీకరించి నిర్బంధానికి వ్యతిరేకంగా పనిచేశారు తీవ్రమైన ప్రజా వ్యతిరేకతతో కెసిఆర్ ప్రభుత్వం కొట్టుకపోయింది ప్రజాస్వామ్యాన్ని కాదని నియంతృత్వాన్ని అమలు చేస్తే ప్రజలు సహించరని సంకేతాన్ని పాలకులకు పంపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచింది ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తొమ్మిది నెలల కాలంలో చేసింది ఏమీ లేదని ప్రజలు గ్రహిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపడానికే సమయాన్ని వృధా చేశారు. రైతులకు రుణమాఫీని పూర్తిగా చేయలేకపోయారు రైతుబంధు ఇప్పటికీ ఇవ్వలేదు గత పదివేల కాలంలో విధ్వంసానికి గురైన విద్యారంగం గురించి నేటికీ సమీక్ష జరపలేదు నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తొక్క నియమకాన్ని కూడా చేపట్టలేదు గత ప్రభుత్వం ఎంపిక చేసిన గురుకుల సంస్థల ఉద్యోగులకు ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఏడో గ్యారంటీగా చెప్పిన సర్కార్ దానిని గాలికి వదిలేసింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పరిపాలిస్తుందని చెప్పడానికి ఎక్కువ కాలం పట్టలేదు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏడు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలందరూ ప్రజాఫంటుతో చేతులు కలిపి రావాలని ఈ సదస్సును జయప్రదం (స్థలం: సుందరయ్య భవనం బాగ్ లింగంపల్లి, హైదరాబాద్) చేయాలని కోరుతున్నాం.ఈ సదస్సులో రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం. ప్రొఫెసర్ జి హరగోపాల్. ప్రొఫెసర్ కాశీం. పౌర హక్కుల సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ లు ప్రసంగిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్ల కో.కన్వీనర్ కావలి యాదయ్య ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేముడి ఉప్పలయ్య రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బేజారి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అడిమయ్య, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో లింగానికి అభిషేకం. స్వామివారికి జోడు సేవ.



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 7** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో నిత్య ఆరాధన పూజల అనంతరం పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హెూమం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి శివయ్య జోడు సేవ ను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహమూర్తి , సాయి కృష? శర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ ప్రభుత్వం ఆలేరు ఆగమయింది.




**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 7**
బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆలేరు ఆగమయిందని ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. ఎ స్సార్ ఎస్పీ నుంచి నీళ్ళను తెచ్చి ఆలేరును తెచ్చి ఆలేరును సస్యశ్యామలం చేస్తున్న బిర్లా ఐలయ్యను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నార నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి





**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 7:**షాద్ నగర్ మున్సిపాలిటీలోనీ మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి గారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు రంగా రంగా వైభవంగా జరిగాయి. ఈ బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్స్ పాల్గొన్నారు.

# సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం.

- విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం-
- నూతన రంగాల్లోకి ప్రవేశం సింగరేణి ఖాళీ ప్రదేశాల్లో ఇకపై గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు.
- సింగరేణి ప్రాంతాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు.
- అత్యాధునిక వైద్య సేవల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.
- దసరా సందర్భంగా అన్ని గనుల్లో విందు, ఉత్పాదకత పెంపుదలపై అవగాహన.
- సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.
- ఈ నెలలో లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల చెల్లింపు
- సింగరేణి చరిత్రలోనే అత్యధికం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి క ృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు.

హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి భాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపందిస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడంలేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తు న్నామన్నారు. సింగరేణి సంస్థ అభివ ృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.

లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయల ను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి గనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమల లోకి అడుగు పెట్ట బోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు-ఉత్పాదకత పై అవగాహన :**

సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉంటుందన్నారు. బొగ్గు ఉత్పత్తి లో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివ ృద్ధిని సాధించగలదన్నారు. కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరా కు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి ద ృశ్య రూపంలో వివరించాలని తెలిపారు.

సింగరేణి అభివ ృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.

సింగరేణి అభివ ృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్య మంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్ష ధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు.

త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్ప బోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల పరిమితి రూ. 8 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు : రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం అమలు జరుపుతున్న సీ.పీఆర్ఎంఎస్ వైద్య సేవల పరిమితిని 8 లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. వారి సొంత గ ృహాలకు స్థలాలు కేటాయింపుపై త్వరలో వివరాలు సేకరించి చర్చిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదలపై కూడా ఆలోచిస్తామని, తగు నిర?యం తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మరియు గ ృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నప్పటికీ తమ ప్రాంతంలో హైదరాబాద్ తరహా అత్యుత్తమ స్థాయి విద్యను అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ను ఏర్పాటు చేసి కార్మికులకే కాక ఇతరులకు కూడా విద్య, వైద్య సేవలు అందించాలన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశామని, ఇక ముందు కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి వారికి బోనస్ ను అందిస్తున్నామని ఇది ఇకపై కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీ ఎం డీ ఎన్.బలరామ్ స్వాగతోపాన్యాసం చేశారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనమనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణ రావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్ టి యు సి) సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ బి. జనక్ ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తూ సింగరేణి కార్మిక సంక్షేమానికి, సమీప గ్రామాల అభివ ృద్ధికి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై పలు సూచనలు చేశారు.

**లాభాల వాటా టాపర్ శ్రీనివాస్ కు రూ. 3.24 లక్షల బోనస్ :**

సింగరేణి వ్యాప్తంగా అత్యధిక లాభాల వాటా పొందిన కార్మికులు అధికారులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, చెక్కుల్ని ప్రదానం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్.డి.ఎల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆసం శ్రీనివాస్ 304 రోజులు పని చేసి రూ. 3 లక్షల 24 వేల 150 రూపాయల లాభాల వాటాను పొంది సింగరేణి టాపర్ గా నిలిచాడు. ఆ తర్వాత కార్మికులు జెస్సి రాజ్ రూ. 3 లక్షల పదివేలు, ఎ.శ్రీనివాస్ రూ. 3 లక్షలు, ఎం.తిరుపతి రూ. 3 లక్షల రూపాయల లాభాల వాటా పొందారు. అలాగే కొందరు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ సందర్భంగా 5000 రూపాయలు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

## అగ్రదేశం అండతోనే పాలస్తీనాపై మారణకాండ.

- ఇజ్రాయిల్ అమానుష, హత్యాకాండ పై ప్రపంచదేశాలు స్పందించాలి.
- గాజాలో జరుగుతున్న మారణహెుమంపై కేంద్రం వైఖరేంటి..?
- వామపక్షాల జిల్లా నేతలు.
- సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,**
అగ్రదేశం అమెరికా అండతోనే పాలస్తీనా పై ఇజ్రాయిల్ మారణ హెుమం స ృష్టిస్తోందని, దీనిపై ప్రపంచదేశాలు స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, సిపిఐ (ఎంఎల్) చంద్రన్నవర్గం జిల్లా నాయకులు బానోత్ ఊక్లా, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గోపాలరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడిమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు అన్నారు. ఇజ్రాయిల్ దుశ్చర్యల నిరసిస్తూ, పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ జాతీయ వామపక్ష పార్టీల పిలుపుమేరకు సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ నుంచి బస్టాండు సెంటర్ మీదుగా రైల్వే స్టేషన్ సెంటర్ వరకు సంఘీభావ, నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై అత్యంత క్రూరత్వనగా, కిరాతకంగా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతోందని, ఏడాది కాలంగా ఈ మరణ హెుమం జరుగుతున్నా ప్రపంచదేశాలు నోరుమెదపకుండా అమెరికాకు భయ పెడుతున్నాయా అని ప్రశ్నించారు. ఏడాది కాలేయం సుమారు 44వేల మంది ఇజ్రాయిల్ దాడిలో బలయ్యారని, ఆస్తులు పూర్తిగా ద్వంసమయ్యాయని అన్నారు. సామ్రాజ్యవాద శక్తుల అండతో తమ భూభాగాన్ని ఆక్రమించి వందేళ్లుగా చిత్రహింసలకు గురిచేస్తున్న ఇజ్రాయిల్ అమానుష చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలస్తీనా పై జరుగుతున్న మారణహెుమం పై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసి వారికి అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. అంతర్జీతీయ సంస్థలు, ప్రపంచదేశాలు స్పందించి పాలస్తీనా లో శాంతిని నెలకొల్పి వారికి స్వేఛగా జీవించే హక్కు కల్పించాలని కోరారు. సలిగంటి శ్రీనివాస్, లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్, నిమ్మల రాంబాబు, ఉమర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, పూర?చందర్ రావు, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, నేరెళ్ల రమేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, భూక్యా శ్రీనివాస్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, అన్నవరపు సత్య నారాయణ, నాగేశ్వర్రావు, వీరన్న, లక్ష్మి, రేపాకులా శ్రీనివాస్, బాలక ృష?, రఘు, ఎమ్మెల్ పార్టీల నాయకులు భూక్యా కిషన్, సర్ప క ృష?, సాంబ, బానోత్ శివం, గణేష్, పి లక్ష్మణ్, చంద్రశేఖర్, రామక ృష?, కుంజా క ృష?, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07**
ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం దుమ్ముగూడెం మండలంలోని పర?శాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానమును ఆయన సందర్శించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని, సీతమ్మ వారి నార చీరల ప్రదేశము మరియు సీతవాగు సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రసాద్ పథకము ద్వారా చేపట్టిన పనులు ఆలస్యం కాకుండా పనులు వేగవంతం చేసి తొందరగా పూర్తయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవస్థానం కు సంబంధించిన భూములను ఆయన పరిశీలించి, దేవస్థానము చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశం లో భక్తులకు నీడనిచ్చే చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అలాగే పర?శాల దేవస్థానం పక్కనున్న పార్కింగ్ స్థలంలో భక్తులు పార్కింగ్ చేయడానికి మరియు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే ఖాళీ ప్రదేశాలలో తులసి వనం ఏర్పాటుచేసి ఔషధ మొక్కలు తులసి, తిప్పతీగ, మల్లేరు, అశ్వగంధ లాంటి ఔషధ గుణానికి సంబంధించిన మొక్కలు పెంచి భక్తులకు తెలిసే విధంగా వాటి యొక్క సమాచారం ప్రదర్శించాలని అన్నారు. ప్రసాద్ పథకం కింద చేపట్టే పనులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా చేపట్టాలని, అందుకు దేవస్థానం అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం బొజ్జు గుప్ప, రామచంద్రుని పేట గ్రామాలను సందర్శించి ట్రైబల్ మ్యూజియంను అభివ ృద్ధి చేయడానికి ట్రైబల్ కు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ గ్రామాలలో గ ృహాలు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఉన్న గ ృహాలు పాతకాలమున కు సంబంధించిన గ ృహాల మాదిరి ఉన్న, ఇంకా వాటిని పాతకాలపు మట్టితో కట్టిన గ ృహాల మాదిరి తయారు చేయాలని,ట్రైబల్ మ్యూజియానికి వచ్చే సందర్శకులు ఆకర్షించడానికి మట్టితో కట్టినవి చూడడానికి ఆదివాసి గిరిజనుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గ ృహ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. అలాగే పాతకాలపు ఎడ్లబండ్లు మరియు గిరిజన రైతులు చేసే వ్యవసాయము పూర్తిగా తాతల కాలం నాటి వ్యవసాయ పద్ధతులు పాటించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పంటలు సాగు చేసుకునే గిరిజన రైతులు తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వచ్చే అంతర పంటలు వేసుకొని లబ్ధి పొందాలని, అందుకు పొలం గట్ల వెంట మరియు ఇంటి వెనక పెరడులో మునగ చెట్లు, జామ చెట్లు, ఇతర ఫలాలకు సంబంధించిన చెట్లు వేసుకుని జీవనోపాధి పొందాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో యాదయ్య, ఎంపీ ఓ రామక ృష?, పర?శాల దేవస్థానం పర్యవేక్షకుడు అనిల్ కుమార్, ఆర్ఐ వెంకటేశ్వర్లు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ ఆటపాటల తో సంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ పండుగను సంబరాల తో జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ గొల్లపూడి భానుమతి మొదటి అదనపు జ్యూడిషన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పివిడి లక్ష్మి, లావణ్య , విశ్వశాంతి కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ దూదిపాల రవికుమార్, నల్లమల్ల ప్రతిభ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి నిరంజన్ రావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే





**సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 07:**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 39 దరఖాస్తులను స్వీకరించారు.అందులో రెవిన్యూ శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 7, డి ఇ ఇ హౌసింగ్ 2,జిల్లా ఎంప్లాయిమెంట్ 2,జిల్లా విద్యా అధికారి 2, చేనేత 2,శిశు సంక్షేమ,జిల్లా గ్రామీణ అభివ ృద్ధి, నీటిపారుదల, జిల్లా పరిషత్ కార్యనిర్వహక,నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి,జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి నాగిరెడ్డి,కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్,కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించల్లి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07, ఆదివాసి గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద ృఢ సంకల్పం తో ఉన్నందున గిరిజన గ్రామాలలోని సబ్ సెంటర్ల లో పీ హెచ్సీల లో మరియు కొత్తగా అవసరమైన చోట సబ్ సెంటర్లు , పి ఎస్సీల నిర్మాణానికి మరియు అవసరమైన గైనకాల జిస్టులు డాక్టర్లు వైద్య పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం తన ఛాంబర్లో ఖమ్మం, మహబూబాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లాల్లోని మెడికల్ ఆఫీసర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ ల పరిధిలోని గిరిజనులు తమ నివాస ప్రాంతాల నుంచి అరగంటలోనే ఆసుపత్రికి చేరుకోవడానికి పీహెచ్సీలు, సబ్ సెంటర్లో డాక్టర్లు, సిబ్బంది అవసరమైన చోట బైక్ అంబులెన్సుల ద్వారా మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే ఐటీడీఏ పరిధిలో వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, పి వి టి జి గిరిజనులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేయాలని అన్నారు. గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాలు, రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ప్రసవ వేదనకు ముందే పిహెచ్సి లకు తరలించడానికి 108 వెళ్లలేని గ్రామాలకు బైక్ అంబులెన్స్ ద్వారా తరలించే విధంగా చూడాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పొందుపరచాలని అన్నారు. ప్రస్తుతం మనకు టీ హబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉందని, భద్రాచలానికి మినీ టి హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించి నందున దానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలో సబ్ సెంటర్ల కి, పిహెచ్సికి అరగంటలో చేరుకునే విధంగా అవసరమున్న చోట కొత్త పీహెచ్ సి లు శాంక్షన్ అవుతున్నాయని, పీహెచ్ కి దూరంలో సిఎస్సి ఉండాలని, అలాగే హెల్త్ హ్యాబిటేషన్ల వారీగా అరగంటలో చేరుకునే విధంగా దారి సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి పోలీస్ సహకారంతో




నేషనల్ హైవేలలో కానీ మండలాల్లో కానీ గ్రామాలలో కానీ ప్రమాదాలు జరిగిన చోట అంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. వరద ముప్పు మరియు రోడ్డు కట్ అయ్యే గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను తరలించి వైద్య సేవలు అందించడానికి స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు అలాగే గైనకాలజిస్టులు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. వరదలు, రోడ్లు కట్టయ్యి డాక్టర్లు వెళ్లలేని సమస్య ఉన్న పీహెచ్ లకు అంబులెన్స్ సౌకర్యం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే సిబ్బంది ఆ ప్రాంత గిరిజనుల భాష వచ్చిన వారిని ప్రపోజ్ చేయాలని అన్నారు. సంబంధిత సబ్ సెంటర్లలో పిహెచ్ఈ లలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్ సక్రమంగా పనులు చేస్తున్నది లేనిది మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. త్వరలో ఐటిడిఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో అన్ని రకాల స్పెషలిస్టుల చేత మెడికల్ క్యాంపు నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత మెడికల్ ఆఫీసర్లు మెడికల్ క్యాంపుల లో పాల్గొని గిరిజనులకు వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. రాత్రిపూట ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చుట్టుపక్కల ఉన్న మండలాల లోని పీహెచ్సీల నుండి వస్తున్న రోగులకు వివిధ రకాల టెస్టుల కొరకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది సహకరించట్లేదని బయట టెస్టింగులు చేసుకుని రమ్మంటున్నారని తన ద ృష్టికి వచ్చిందని అలాగే మందులు కూడా బయట కొనుక్కోమని సిబ్బంది సూచిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని మునుముందు అలా జరగకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి సరి అయిన వైద్యం చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామక ృష?, డాక్టర్ చైతన్య, మరియు వివిధ సబ్ సెంటర్లు పీహెచ్సి ల నుండి వచ్చిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో వెంకటరమణ ఏజెన్సీస్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్..



తల్లాడ అక్టోబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : తల్లాడ పట్టణంలోని ఖమ్మం వెళ్లే రోడ్ లో ఉన్న వెంకటరమణ ఏజెన్సీస్ పెట్రోల్ బంకును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు. తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి దైత రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బంకును ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించి వారి మన్నలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున రావు, మాజీ ఎంపీటీసీ తాళం జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బొడ్డు రామ్ లక్ష్మణ్, దీవెల క ృష?య్య, కటికి కిరణ్ కుమార్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, జీ ఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ విహెచ్, ఆర్. కృష్ణయ్యలను కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..






తల్లాడ అక్టోబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్

మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. క ృష్ణయ్యను తల్లాడ మండల నాయకులు కలిశారు. సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్. క ృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మోదుగు బాలక ృష ఆధ్వర్యంలో తల్లాడ మండలానికి చెందిన అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి కలిశారు. ఈ సందరరేగా పలు రాజకీయ విషయాలను చర్చించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు నాయకులు తెలిపారు.

## స్వామివారికి నిత్య కళ్యాణం. స్వామివారి నిత్య రాబడి రూ.54.93 లక్షలు.



సి కే న్యూస్ ,యాదగిరిగుట్ట, మధు: అక్టోబర్ 7.. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారినిదర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హోమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. కొండ కి సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆలయ నిత్య రాబడిలో భాగంగా సోమవారం రోజున రూ.54,93,945, ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు, ఆలయ అర్చకులు కాండూరి శ్రీనివాసచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కిరణ్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు.

సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 7.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని డాక్టర్ స్వర?లత మేడం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు మరియమ్మ భాగ్యమ్మ లూర్దు శౌరీ ముఖ్య అతిథులుగా డాక్టర్ జ్యోతి మేడం పాల్గొని ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించినారు.



## యాదగిరిగుట్ట . సర్వే పకడ్డందీగా చేయాలి. జిల్లా కలెక్టర్



సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 7 :యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలో జరుగుతున్న డిజిటల్ కార్డు సుర్వే ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు .కే. జండగే సోమవారం ఆక స్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ. సర్వే పకడ్బం దీగా కచ్చి తత్వం తో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్. జంగంపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట..అఖిల భారత పద్మశాలి సత్రం లో బతుకమ్మ వేడుకలు

సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 7 :యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని అఖిలభారత పద్మశాలి సత్రంలో 'మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా పద్మశాలి మహిళలు . ఆర వ రోజు అలిగిన బతుకమ్మ సంబరాల ను నిర్వహించారు. మహిళలు రంగురంగుల బతుకమ్మ పేర్చి ఆట పాటల తో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సన్న రకాల ధాన్యం క్వింటాకు 500 బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించిన తాహసిల్దార్, ఏఓ

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 07: మఠంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ లావూరి మంగ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం సన్న రకాల ధాన్యం కింటాకు 500 రూపాయల బోనస్ ప్రకటించిన దృశ్య ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం కొరకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లావూరి మంగ,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏపీఎం సౌజన్య,ఏఈఓ లు భవన్,శ్రావ్య,సునీత,సహకార సంఘం సీఈఓ తిరుపతయ్య మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లాడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొండలరావు తెలుగు ప్రభ ఆవిష్కరణ



తల్లాడ,అక్టోబర్ 7 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )

మండల పరిధిలో పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కొండలరావు తెలుగు ప్రభ పత్రికను ఆవిష్కరించి పత్రికలోని అన్నిటిని కథనాలుగా విశ్లేషించి ప్రజలకు చేరువుగా విషయాల్ని ప్రజలకు తెలియపరిచేటట్లుగా చూడాలని సూచనలు సలహాలు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో తెలుగు ప్రభ రిపోర్టర్ నార పోగు ప్రసాద్. మేడి బసవయ్య రిపోర్టర్ యాకోబు. ప్రసాదు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ వాచ్ మెన్ కు ఆర్థిక సాయం అందజేసిన మార్నింగ్ వాకర్స్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 7.మండల కేంద్రంలోని హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలలో వాచ్మేన్ గా విధులు నిర్వహిస్తున్న కట్టంగూరి నరసింహ కు వాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అంతేకాకుండా పలు స్వఛరేద కార్యక్రమాలు నిర్వహిస్తున్న హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని డాక్టర్ స్వర లత మేడం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు మరియమ్మ భాగ్యమ్మ లూర్దు శౌరీ ముఖ్య అతిథులుగా డాక్టర్ జ్యోతి మేడం పాల్గొని ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించినారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి .....



● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

**సీకె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ - 07:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన శీలం లక్ష్మి తన భర్త అనారోగ్య కారణంతో మరణించారని, దళిత బంధు యూనిట్ క్రింద 2022 సెప్టెంబర్ లో గొర్రెల షెడ్డు వేశామని, గొర్రెలు ఇప్పటి వరకు రాలేదని, తనకు గొర్రెలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ,ఎస్సి కార్పొరేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

రఘునాథపాలెం మండలం వి.వి. పాలేం గ్రామానికి చెందిన కొల్లి ఉపేంద్రయ్య తనకు 2020-21 లో మంజూరు చేసిన ఎస్సి స్వశక్తి యూనిట్ సబ్సిడీ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సి కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు తమకు 5 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, ప్రస్తుతం కొన్ని పంచాయతీలలో రెండు, మరికొన్నిటీలో ఒక నెల జీతం చెల్లిస్తామని చెప్పారని, మా యందు దయతలచి దసరా లోగా అన్ని నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ గ్రామంలోని జనరల్ ఫండ్ వివరాలు పరిశీలించి మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు పూర్తి స్థాయిలో చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

వైరా పట్టణం 10వ వార్డు గండగలపాడు కు చెందిన ఎం. సైదులు, తన భార్య రాజ్యలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలని, గత 13 ఏండ్లుగా నడుం పడిపోయి మంచెంలో ఉంటుందని, తన భార్యకు సదరం సర్టిఫికెట్ అందించాలని దరఖాస్తు చేసుకోగా, డిపిఎం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం రూరల్ మండలం పెద్దతండకు చెందిన డి. ఉపేందర్, సాగర్ పంట కాలువ అప్రోచ్ కెనాల్ ద్వారా రైతుల పొలాలకు నీరు అందించే కాలువను ఇష్టం వచ్చినట్లుగా కబ్జా చేశారని, ఈ కాలువకు పునర్జీవం కల్పించి నీరు పడే విధంగా చేయగలరని పెద్దతండా గ్రామ ప్రజలు కోరగా, ఈఈ ఇరిగేషన్ శాఖకు రాస్తూ పరిశీలించి నివేదిక రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం జిల్లా కోశాధికారిగా జిల్లాలో సేవలు అందించిన వి. సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య , కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 10 లోపు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి.....

ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కే. రవి బాబు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ - 07:** జిల్లాలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కే. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 3 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 2 మ్యాథ్స్, 2 పొలిటికల్ సైన్స్ అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ అనుమతించారని తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు, టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్క్ మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత ధ్రువీకరణ పత్రం లేదా 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు జత చేస్తూ అక్టోబర్ 10 వ తారీఖు సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ లో ఉన్న ఇంటర్మీడియట్ జిల్లా శాఖ కార్యాలయం నందు సమర్పించాలని, మల్టీజోన్ వన్ కు సంబంధించిన వారు మాత్రమే ఇట్టి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్కుల మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని, ఇతర వివరాలకు www.khammam.telangana.gov.in వెబ్ సైట్ పరిశీలించాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల పాస్టర్స్ సంఘం అధ్యక్షులుగా పాస్టర్ నతనీయేలు



క్రైస్తవ సంఘం అభివృద్ధికై దైవ సేవకులు ముందుకు నడవాలి

నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 07:** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో బైబిల్ ఫెలోషిప్ చర్చ్ నందు మండల పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం మాజీ అద్యక్షులు ప్రస్తుత నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యం దాసు బాబు అధ్యక్షతన మరియు నియోజక వర్గ కమిటి సహకారముతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సమావేశములో నియోజక వర్గ అద్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న దినములలో అన్ని క్రైస్తవ సంఘముల అభివృద్ధి కొరకు క్రైస్తవ నాయకులు అంత కలిసి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఎన్నిక చేయబడిన నూతన కమిటీ సభ్యులు. మఠంపల్లి మండల నూతన అధ్యక్షుడిగా పాస్టర్ నతనీయేలు నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. సత్య నందం వైస్ ప్రేసిడెంట్: జీ.యాకోబు జనరల్ సెక్రటరీ:యస్. మోహన్ ట్రెజరరీ పాస్టర్ యేసుదానము. ఈ కార్యక్రమంలో నియోజక క్రిష్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ లీగల్ అడ్వైజర్ గా రామకృష్ణ ని, కో ఆర్డినేటర్ గా అజ్మీరా సైధా నాయక్ ని సోషల్ మీడియా కన్వీనర్ గా మాలోతూ నాగు నాయక్ లను నియోజక వర్గ అద్యక్షుడు శామ్యూల్ గుండు నియమిస్తూ వారికి నియామక పత్రములు అందజేశారు.నూతనంగా ఎన్నికైన వారికి నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ యెహోషపాతు,జనరల్ సెక్రటరీ పాస్టర్ జాన్ పాల్ రామినేని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమవేశములో ముఖ్య అతిధులుగా హుజూర్ నగర్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ ,హుజూర్ మండల అధ్యక్షులు పాస్టర్ అదాము, జనరల్ సెక్రటరీ పాస్టర్ రూబేన్ సన్ పాస్టర్ హట్యా నాయక్ ,పాస్టర్ ధనంజయ, పాండు తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## రెండవ వార్డులో బతుకమ్మ సంబరాలు

కౌన్సిల్ చెట్ల పావని నర్సింలు ఆధ్వర్యంలో




**సి కే న్యూస్ షాద్ నగర్: అక్టోబర్ 7 :** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ ఆఫీసర్స్ కాలనీ శ్రీ ఆంజనేయస్వామి గుడి కమాన్ వద్ద సోమవారం ఆరవ రోజు అలిగిన బతుకమ్మ సంబరాలు కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు గారి ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ బతకమ్మ సంబరాలలో వార్డులోని మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో సంబరాలు చేసుకుంటున్నారు.

## అక్టోబర్ 8న ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం.....

జిల్లా మత్స్య అధికారి రాజ నర్సయ్య

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ - 07:** నేడు (మంగళవారం) ఉదయం 9 గంటలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి నివేదికలు సమర్పించాలి

- సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు ఏర్పాట్లు చేయాలి
- ఉపముఖ్యమంత్రి సమీక్ష, సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల శంఖుస్థాపన లపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్-7:** మంగళవారం ఉపముఖ్యమంత్రి సమీక్ష కు, ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులతో ఉపముఖ్యమంత్రి సమీక్షపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం ఉపముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారని, నివేదికలు సిద్ధంచేసి సమర్పించాలని అన్నారు. అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించి ఒకే ఫార్మాట్ లో నివేదిక ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్ని వసతి గృహాలు ఉన్నవి, ఏ ఏ ప్రదేశాల్లో ఉన్నవి, స్వంత భవనమా, అద్దె భవనామా, సమస్యలు సంగ్రహంగా పొందుపర్చుతూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

ఈ నెల 9న డిఎస్సి ఉద్యోగ నియామకపత్రాలను హైదరాబాద్ లో సీఎం చేతుల మీదుగా అందుకోవడానికి జిల్లా నుండి ఎంపికయిన వారిని హైదరాబాద్ తీసుకొని వెళుటకు బస్సుల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. 500 మందికి పైగా ఎంపికయిన వారు జిల్లా నుండి ఉన్నందున తదనుగునంగా బస్సుల ఏర్పాటు ఉండాలన్నారు.



ఈ నెల 11న జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల నుండి విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి, చర్చ జరగాలన్నారు.

దళితబంధు గ్రౌండింగ్ యూనిట్లలో దారిమళ్ళిన యూనిట్ల విషయమై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. దారిమళ్లిన యూనిట్ వివరాలు, లబ్దిదారుడు, యూనిట్ ఇప్పుడున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రేష్ఠ, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి/ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందిగా ఉన్న బ్రిడ్జి ని తొలగించాలి.




**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 7**

యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజలకు ఇబ్బం దిగా ఉన్న బ్రిడ్జి ని తొ లగించాలని సిపిఐ జి ల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అ అన్నారు. సోమవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో బం బండి జంగమ్మ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్. జిల్లా సమితి సుభ్యులు బబ్బు రి శ్రీ ధర్. సి పి ఐ మండల సహాయ కార్యదర్శి పేర బోయిన మహేందర్. మున్ని పల్ కో ఆపన్ పేర బోయి న పెం య్య పాల్గొన్నారు

## దుర్గామాతను దర్శించుకున్న మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్

సన్మానించిన తోగుట వీర క్షత్రియ సంఘం నాయకులు



**పెబ్బేరు అక్టోబర్07 (సి కే న్యూస్)**

పెబ్బేరు పట్టణ కేంద్రంలో నవరాత్రులలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మ దేవాలయం వద్ద తొగుట వీర క్షత్రియ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సోమవారం పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తొగుట వీర క్షత్రియ సంఘం వారు ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి లను సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి,మిద్దె శ్రీ కాంత్,తొగుట వీర క్షత్రియ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామి గుడి ఆవరణలో విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టు నాటడం

● కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు ఆధ్వర్యంలో

**సి.కె న్యూస్షాద్ నగర్ : అక్టోబర్ 7:** షాద్ నగర్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ ఆఫీసర్స్ కాలనీలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో సోమవారం రోజు సాయంత్రం విజయదశమి సందర్భంగా నూతనంగా జమ్మి చెట్టు నాటడం జరిగింది. కౌన్సిలర్ చెట్ల పావని నర్సింగ్ మాట్లాడుతూ మన వార్డులో విజయదశమి రోజు శమీ పూజ చేసుకోవటానికి జమ్మిచెట్టు లేదు అందువల్ల ఈరోజు మనగుడి ఆవరణలో జమ్మి చెట్టు నాటుకోవడం జరిగింది. ఇక ఈ విజయదశమి రోజు నుండి మనం ఆఫీసర్స్ కాలనీ శ్రీనగర్ కాలనీ నోబుల్ పార్క్ కాలనీ భాగ్యనగర్ కాలనీ వాసులకు ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు, చెట్లశంకర్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస చారి, శ్రీనివాస్ రెడ్డి, జుట్టు రాజు, రామ్మోహన్ శర్మ, రాజ వర్ధన్ రెడ్డి, శేఖర్ గౌడ్,మరియు కాలనీవాసులు పాల్గొన్నారు...




## ఖమ్మం ఎక్సైజ్ పోలీసుల బతుకమ్మ వేడుకలు..

సే నో డ్రగ్స్ ప్లకార్డులతో వినూత్న బతుకమ్మలు..




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ 7:** బతుకమ్మ ఆడడం అందరూ మహిళలు చేస్తారు.. బతుకమ్మ పండుగ అంటే తొమ్మిది రోజులపాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆటలు ఆడి పాటలు పాడుతారు. కానీ ఖమ్మంలో.. ఎక్సైజ్ మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు. అందరిలాగానే బతుకమ్మను ఎక్సైజ్ మహిళా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ ప్రజలకు పలు సందేశాలను.. అందిస్తూ బతుకమ్మను ఆడడం కొసమెరుపు. సే నో డ్రగ్స్ అంటూ పూలతో కూడా 1098, డయల్ నెంబర్ కు 24/7 పూలతో డెకరేట్ చేసి బతుకమ్మ ఆడడం కోసం మెరుపు. బతుకమ్మ ఆటలో మహిళా కానిస్టేబుల్స్, మహిళా ఎక్సైజ్ సిబ్బంది వినోద్ నగర్ రీతిలో బతుకమ్మ ఆడడం పట్ల డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ లు అభినందించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**కలిదిండి, సికె న్యూస్ ప్రతినిది:** కలిదిండి మండలం గుర్వాయిపాలెం గ్రామంలో గూట్ల చిట్టి మాణిక్యాలరావు కుమార్తె చి: మైనా నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని వారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్, తెలుగు నవ గర్జన పార్టీ ఇంఛార్జి గూట్ల ఈశ్వర్, కాకర్ల కిషోర్ బాబు, గరికిముక్కుల నరేష్. అనంతరం అదే గ్రామానికి చెందిన భూపతి రవికిరణ్, మరియమ్మ దంపతుల కుమార్తె పుట్టిన రోజు సందరరేగా చిన్నారిని ఆశీర్వదించిన టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కాకర్ల కిషోర్ బాబు, గూట్ల ఈశ్వర్, గరికిముక్కుల నరేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను తరలించకుండా రహదారి ని జెసిబి తో గోతులు

**కృష దేవి పేట ఎస్సై టి.దివ్య**



**గొలుగొండ, సికె న్యూస్ ప్రతినిది:** మండలంలో చోద్యం బోడ్డెరు వాగు పై ఉన్న వంతెన సమీపంలో నుండి ఇసుకను తరలించ కుండా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఆదేశాలతో క ృష దేవి పేట ఎస్సై టి.దివ్య జెసిబి తో రహదారులను గోతులు తవ్వించారు. చోద్యం వంతెన సమీప నుండి నిత్యం నాటు బళ్ళు ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారని వాటిని అరికట్టేందుకు ఈ విధంగా రహదారిని గోతులు తీయించడం జరిగిందని ఎస్సై తెలిపారు. జెసిపి తో తీయించిన గోతులను పూడ్చివేసి ఇకపై కృషా? దేవి పేట పరిధిలో ఉన్న బ్రిడ్జిలు దగ్గర నాటుబళ్ళు, ట్రాక్టర్లు, తో ఎవరైనా ఇసుకను తరలించినట్లయితే అలాంటి వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందరరేగా తెలిపారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్





**కైకలూరు, సికె న్యూస్ ప్రతినిది** ఏలూరుజిల్లా కైకలూరు మండలం వరహాపట్నం గ్రామంలో కాగితాల విజయ్ బాబు కుమార్తె మరియు పళ్లెం, తాతారావు, కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకలో కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ పాల్గొని కాబోయేవధూవరులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి..

**యాచారం సి కే న్యూస్ :** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి నడ్డి విజయ్ కుమార్ కోరారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో మా ప్రియతమ నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అనధికా లము నుండి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్నారు. మూడుసార్లు ఓటమి చవిచూసిన మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ పార్టీ బలపేతానికి ఆయన చేసిన క ృషి మరువలేనిది అని అన్నారు. నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు, యువజన నాయకులకు అండగా ఉండి నేను ఉన్నానంటూ మాలో ధైర్యాన్ని నింపారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దది ఎక్కువగా ఉన్నారని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర నాయకత్వం మంత్రి పదవి ఇచ్చి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానం చేరుకున్న నాయకుడు రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్టానాన్ని ఆయన వేడుకుంటున్నారు.

# సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధృవీకరించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- సన్న రకాల ధాన్యాన్ని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -07:** ఖరీఫ్ 2024-25 సీజన్ లో జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ కలెక్టర్ మ ృణాల్ శ్రేష' తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర?యించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.

సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనాతో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ ృవీకరణ చేసి కొనుగోలు కేంద్రాల మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి అంచనాలను బుధవారం నాటికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యానికి, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మూడు, నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఒక మండల స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించామని అన్నారు.

మండల స్థాయి అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి స్థలం అనుకూలత, మౌళిక వసతులు (వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్), గన్ని సంచులు నాణ్యత పరిశీలన చేయాలని అన్నారు. ప్రతి రోజు మండల అధికారులు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియ తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్ ఏర్పాటుచేసి, దానిపై సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు 24 గంటలలో తరలించాలని, లేని పక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని, ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు.

రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోను తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మండల ప్రత్యేక అధికారికి సంపూర? అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సరిహద్దుల నుంచి మన జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు, నీడ మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్త ృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన మేర శిక్షణ అందిస్తామని అన్నారు. ఐకెపి కేంద్రాలు తేమ యంత్రాల పనితీరు పరిశీలించి అవసరమైతే నూతన యంత్రాల కోసం డి.ఆర్.డి.ఓ. కు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

పి.ఏ.సి.ఎస్ సంబంధించి కొనుగోలు కేంద్రాలకు తప్పనిసరిగా 2 నుంచి 3 ఎకరాల స్థలం అందుబాటులో ఉండాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు నిమిత్తం వేరు వేరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నూతన కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఇంచార్జి అదనపు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపీవోలు లు, డిపిఎం లు, కొనుగోలు కేంద్రాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవినవరాత్రులు చెడుపై మంచి విజయం సాధించడానికి సూచకం

- పలు దుర్గామాత మండపాలను సందర్శించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- రెండవ వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు కూతురు చైత్ర పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 7:** చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రజలు దేవినవరాత్రులు నిర్వహించి విజయదశమి జరుపుకుంటారని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మున్సిపాలిటీలోని రెండవ వార్డు రాఘవేంద్ర కాలనీ,భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారు ఈ దేవినవరాత్రులలో వివిధ అలంకారాలతో భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా కొలువుదీరుతారని ఆయన అన్నారు. భక్తులు దేవి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే సమాజంలో చెడుపై మంచి విజయం సాధిస్తుందని విశ్వశిస్తారని ఆయన తెలిపారు. అలాగే రెండోవాడు కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు గార్ల కూతురు చైత్ర పుట్టినరోజు వేడుకలులో పాల్గొన్నారు. చిన్నారి చైత్రలో కేక్ కటింగ్ చేయించి చిన్నారికీ దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు,భూపాల్ రెడ్డి,గుడ్డు యాదవ్,స ృజీవన్,చెట్ల శంకర్, పచ్చని నరసింహులు, రామ్మోహన్ రావు,జుట్టు రాజు,శ్రీనివాస చారి,శ్రీనివాస్ రెడ్డి,మరియు కాలనీలోని ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....











# తెలుగు టైర్-2.. కుర్ర భామల గట్టి పోటీ!



## రుహానీ శర్మ ట్రెడిషన్ లుక్ స్లేస్



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొదవ లేదు. ఎప్పటికప్పుడు కొత్త భామలు.. చిత్రసీమకు పరిచయం అవుతూనే ఉంటారు. కొందరు డెబ్యూతోనే మంచి హిట్స్ సాధిస్తారు. మరికొందరు ఫ్లాప్స్ అందుకున్నా.. మెల్లగా క్రేజ్ సంపాదించుకుంటారు. ఇంకొందరు స్టార్టింగ్ లో సక్సెస్ అయినా.. ఇండస్ట్రీకి దూరం అయిపోతుంటారు. ఏదేమైనా.. ఇప్పుడు తెలుగులో యంగ్ బ్యూటీలు బోలెడు మంది ఉన్న విషయం తెలిసిందే. తమ సినిమాలతో అలరిస్తున్నారు. యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు.

అయితే తెలుగు సినీ ఇండస్ట్రీలో టైర్-1, టైర్-2 క్యాటగిరీస్ ఉన్న సంగతి తెలిసిందే. హీరోల్లానే.. హీరోయిన్లకు కూడా అవి ఉంటాయి. ఇప్పుడు టైర్-2 హీరోయిన్ల క్యాటగిరీలో టాప్ ప్లేస్ కోసం పలువురు బ్యూటీలు పోటీ పడుతున్నారని తెలుస్తోంది. వరుస ఛాన్సులు దక్కించుకుని.. టాప్ ప్లేస్ కు వెళ్లిపోవాలని ఉవ్విళ్లూరుతున్నారు భామలు. తమ అప్ కమింగ్ చిత్రాలపై నమ్మకాన్ని పెట్టుకున్నారు. కొత్త అవకాశాల కోసం చూస్తున్నారు. వారిలో మీనాక్షి చౌదరీ.. అందరి కన్నా ముందు ఉందని టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. %ూశ్రీంశీ =ఘుఀ% - బాలయ్య లెక్క పెరిగింది ప్రస్తుతం టాలీవుడ్ లో మీనాక్షి చౌదరీకి ఫుల్ డిమాండ్ ఉందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అటు సీనియర్ ఇటు జూనియర్ హీరోల సినిమాల్లో యాక్ట్ చేస్తోంది. ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. 2024 సంక్రాంతికి వచ్చిన గుంటూరు కారంలో నటించిన అమ్మడు.. రీసెంట్ గా విజయ్ ది గోట్ లో మెరిసింది. ప్రస్తుతం వెంకటేష్, అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ లో యాక్ట్ చేస్తోంది. వరుణ్ తేజ్ మట్కా, విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ, దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్, మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర చిత్రాలతో త్వరలో సందడి చేయనుంది. %ూశ్రీంశీ =ఘుఀ% - డిసెంబర్ లో లెక్క తేలిపోతుందిలే! రీసెంట్ గా మిస్టర్ బచ్చన్ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన.. హీరోయిన్ భాగ్యశ్రీ బొర్సే టైర్-2 టాప్ ప్లేస్ పై కన్నేసింది. డెబ్యూ సినిమా ఫ్లాప్ అయినా.. కొందరు మేకర్స్ దృష్టిలో పడింది. స్టార్ హీరో విజయ్ దేవరకొండ మూవీలో నటిస్తోంది. రానా, దుల్కర్ సల్మాన్ మల్టీస్టారర్ లో కూడా యాక్ట్ చేస్తోంది. అదే సమయంలో హీరోయిన్ నభా నటేష్.. కొంత గ్యాప్ తీసుకున్న తర్వాత ఇప్పుడు సినిమాల్లో మళ్లీ యాక్ట్ చేస్తోంది. ప్రమాదంలో గాయపడి.. రెస్ట్ తీసుకుని.. వరుస సినిమాలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పుడు స్వయంభులో యాక్ట్ చేస్తోంది. %ూశ్రీంశీ =ఘుఀ% - ఆ హీరోయిన్ల రూట్ ఫాలో అవుతున్న మీనాక్షి చౌదరి.. ఫలితం దక్కుతుందా.. యువ కథానాయకుడు నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న స్వయంభులో ముఖ్యపాత్ర పోషిస్తోంది నభ. గట్టి హిట్ అందుకుని కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తోంది. మరోవైపు, రాధిక.. అదేనండీ నేహా శెట్టి వరుస సినిమాల్లో నటిస్తోంది. మంచి హిట్ సాధించాలని పట్టుదలతో ఉంది. కెరీర్ ను మలుపు తిప్పే హిట్ కొట్టి.. టాప్ ప్లేస్ కు వెళ్లేందుకు ట్రై చేస్తోంది. బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య కూడా యంగ్ హీరోయిన్లతో పాటు రేసులో ఉంది. మరి వీరంతా తమ కొత్త చిత్రాలతో ఎలా మెప్పిస్తారో.. ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



దక్ష నాగర్కర్ ఎరుపు రంగులో దేవదూతలా మెరుస్తుంది

# డబుల్ ఇస్మార్ట్ దెబ్బకు నితిన్ సినిమా కూడా!



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వెంకీ కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు. అలాగే వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ తెరకెక్కుతోంది. ఈ రెండు సినిమాలపై నితిన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. భీష్మ తర్వాత నితిన్ కి సాలిడ్ హిట్ పడలేదు. దీంతో రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలతో సక్సెస్ లు అందుకొని తన మార్కెట్ పెంచుకోవాలని నితిన్ భావిస్తున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాత టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీ చేయడానికి నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. %ూశ్రీంశీ =ఘుఀ% - భార్య ముందు పరువు పోయింది.. నటుడి ఆవేదన! ఈ సినిమా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిరంజన్ రెడ్డి నిర్మించడానికి ముందుకొచ్చారు. ఈ సినిమా ఏకంగా 80 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేయాలని విక్రమ్ కె కుమార్ భావిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో మూవీ కథ సిద్ధం చేసారంట. విక్రమ్ కె కుమార్, నితిన్ కాంబినేషన్ లో 2012లో ఇష్క్ మూవీ వచ్చింది. ఫ్లాప్ లతో ఉన్న నితిన్ కి ఇష్క్ మంచి సక్సెస్ ఇచ్చి మరల లైన్ లోకి తీసుకొచ్చింది. అయితే నిరంజన్ రెడ్డి రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ థియాట్రికల్ రైట్స్ ని భారీ ధరకి కొనుగోలు చేశారు. ఈ మూవీ డిజాస్టర్ కావడంతో ఏకంగా 40 కోట్ల వరకు నష్టం వచ్చిందంట. ఈ నేపథ్యంలో దీంతో ఈ సినిమా నిర్మాణం భారం అవుతుందని డ్రాప్ అయ్యారంట. దీంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ని సుధాకర్ చెరుకూరి టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే ఛాన్స్ ఉందంట. %ూశ్రీంశీ =ఘుఀ% - 'వెనం: ది లాస్ట్ డ్యాన్స్' ట్రైలర్: గగుర్పొడిచే విన్యాసాలు సుధాకర్ చెరుకూరి ప్రస్తుతం మోక్షజ్ఞ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మూవీ చేయబోతున్నాడు. అలాగే నాని, శ్రీకాంత్ ఓదేల కాంబినేషన్ లో మరో సినిమాని చేస్తున్నారు. నితిన్ ప్రస్తుతం చేస్తోన్న రెండు సినిమాలు కంప్లీట్ అయిన తర్వాత విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీని స్టార్ట్ చేసే అవకాశం ఉందంట. మేగ్జిమమ్ 2025లో ఈ సినిమా పట్టాలు ఎక్కొచ్చని ఇండస్ట్రీలో అనుకుంటున్నారు. ఇక డబుల్ ఇస్మార్ట్ నష్టం కారణంగా నిరంజన్ రెడ్డి హనుమాన్ సీక్వెల్ నిర్మణ బాధ్యతల నుంచి కూడా తప్పుకున్నారనే ప్రచారం నడుస్తోంది. బడ్జెట్ పరిధి పెరిగిపోవడంతో మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం నిరంజన్ రెడ్డి సాయి ధరమ్ తేజ్ తో చేస్తోన్న మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా కూడా భారీ బడ్జెట్ తోనే తెరకెక్కుతోంది.